రైతులను దగా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు - వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 08 డిసెంబరు 2025 8 పేజీలు

సాయుధ దళాల సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: సాయి దళాల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. చిత్తూరులో సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాయుధరాల త్యాగాలను స్మరించుకోవడానికి ఫ్లాగ్ డే ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపారు. ఈ సందర్భంగా సేకరించిన నిధులను వీరమరణం పొందిన సైనిక కుటుంబాల సంక్షేమానికి వినియోగించుకోవడం గొప్ప విషయమని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన వంతుగా విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి రాఘవులు మాజీ సైనిక ఉద్యోగులు ఎన్‌సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు భావజాలం, ఉద్యమ ఫలితాలు విస్తృత ప్రచారం

ప్రతి కార్యకర్త సైద్ధాంతిక సోషల్ మీడియా సైనికుడు కావాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపు

ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త సైద్ధాంతిక సోషల్ మీడియా కార్యకర్తలుగా తయారు కావలసిన అవశ్యకత ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలునిచ్చారు. తిరుపతి గంధమనేని శివయ్య భవన్ లో రెండు రోజుల పాటుగా జరుగుతున్న సిపిఐ సోషల్ మీడియా రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ముగింపు సమావేశం ఆదివారం సాయంత్రం ఎఐవైఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై న ఈశ్వరయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి అన్నారు. ఒకప్పుడు విశాలాంధ్ర పత్రిక కోసం మూడు రోజులు ఎదురు చూసి తెప్పించుకుని చూసిన సందర్భాలు ఉన్నాయి అన్నారు. నేడు మీడియా విస్తృతంగా పెరిగింది అన్నారు. విద్యార్థి, యువజన సంఘాలు సమాజం లోని సమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటాలను విస్తృతంగా సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మనం పెట్టే పోస్టులు, చేసే షేరింగ్ అభ్యుదయ భావాల వైపుగా ఉండాలి అన్నారు.

- వార్త మెయిన్‌లో

చెరువుకు గండి కొట్టిన వెంచర్ యాజమాన్యం

పంట పండటం ప్రశ్నార్థకమే.. రైతులు ఆవేదన - యాకసిరి చెరువుకు సంబంధించిన భూమి ఆక్రమణ

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల పరిధిలోని యాకశిరి చెరువుకు సమీపంలో సాగరమాల రహదారి నిర్మాణం జరుగుతుండడంతో ఆ ప్రాంతంలోని భూములకు మంచి విలువ వచ్చింది. తిరుపతికి చెందిన ఓ వ్యక్తి చెరువుకు ఆనుకుని 80 ఎకరాలలో సాగరమాల -2 అనే పేరుతో వెంచర్ వేసి దాని చుట్టూ గోడను నిర్మించారు. ఇక్కడే సర్వేనెంబర్ 18 లోని చెరువు పోరంబోకు కింద ఉన్న సుమారు 40 ఎకరాలను పేద రైతులు సాగు చేసుకుంటుండగా స్థానిక నాయకుల ద్వారా వాటిని కొనుగోలు చేసుకుని పట్టా భూమిలో కలుపుకుని ఏడాది క్రితం వెంచర్ వేశారు. అయితే ఈ ఏడాది భారీగా వర్షాలు రావడంతో చెరువుకు ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు భారీగా రావడంతో వెంచర్ నిర్మించి గోడలు ఎక్కడ కూలిపోతాయోనని రాత్రికి రాత్రి యంత్రాల ద్వారా కలుజు ప్రాంతంలో సుమారు 20 అడుగుల మేర రెండు ప్రాంతాలలో గండి కొట్టారు. కనీసం నీటిపారుదల శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోకుండా గండి కొట్టి రైతుల పొట్ట కొట్టారు. చెరువుకు ఆయకట్టు కింద సాగు చేసే సుమారు 2.500 ఎకరాలకు ఈ ఏడాది చివరి తడులు దక్క కుండా పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాట్లాడుతూ చెరువు కింద సుమారు 2.500 ఎకరాల వరకు వరి సాగు చేస్తున్నామని అలాంటి చెరువుకు గండి కొట్టి నీరంతా వృధాగా పోతుందని నీటిపారుదల శాఖ అధికారికి సమాచారం ఇచ్చినా కనీసం కన్నెత్తి చూడకపోవడం ఏంటని వాపోయారు. జిల్లా అధికారులు రైతులు గోడు పట్టించుకుని వరి సాగు చేసుకునేందుకు చెరువులో పుష్కలంగా నీరు పుష్కలంగా ఉండడంతో పాటుగా ఆక్రమణకు గురైన చెరువు పోరంబోకుపై చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కార్మిక చట్టాలపై కేంద్ర నిర్ణయం దుర్మార్గపు చర్య

- కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

- వార్త మెయిన్‌లో

ఘనంగా కనకదాస జయంతి పాలకలశాల శోభాయాత్ర

పాల్గొన్న రాష్ట్ర మంత్రి సవిత, కర్నాటక మాజీమంత్రి వర్తూరు ప్రకాష్, శాసనసభ్యులు ఎన్. అమర్నాథరెడ్డి -8లో

తిరుపతి జిల్లా వైసీపీ సంస్థాగత కార్యదర్శిగా తిరువేంగడం

విశాలాంధ్ర-నారాయణవనం: వైసీపీ సంస్థాగత కార్యదర్శిగా నారాయణవనం మండలం తిరువట్యం పంచాయతీకి చెందిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు కే.తిరువేంగడం ను వైయస్సార్ సిపి అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు కె.తిరువేంగడం మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకం ఉంచి తిరుపతి జిల్లా వైసీపీ సంస్థాగత కార్యదర్శిగా నియమించినందుకు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి ఎంపీ మద్దెల గురుమూర్తి,సత్యవేడు నియోజకవర్గ నూకతోటి రాజేష్ ఉమ్మడి జిల్లా క్రియాశీలక కార్యదర్శి,టి రాకేష్ కిరణ్ మండల వైయస్సార్సీపి అధ్యక్షులు సొరకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించడం తో సత్యవేడు నియోజకవర్గంలో వైయస్సార్సీపి పార్టీ కోసం పార్టీ కార్యక్రమంలో అందరితో కలిసి మనిషి పార్టీని బలోపేతం కోసం నేను నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-గంగాధర్ నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యాదవులను కించపరిచేలా మాట్లాడాడని ఆయన యాదవులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవ బీసీ కులానికి చెందిన ఐఏఎస్ అధికారిని వాడు వీడు అని సంబోధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీలు రాష్ట్రానికి పార్టీలకు బలమైన వర్గానికి సంబంధించిన వారిని అలా సంబోధించడం సబబు కాదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వెంటనే బీసీలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ జ్యోతి యాదవ్, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మురళి యాదవ్, ఆవుల గోపి యాదవ్, యాదవ్ సాధికార మహిళ అధ్యక్షురాలు గాయత్రి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ లోకమ్మ ,మండల మహిళా అధ్యక్షురాలు భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్ టెక్నీషియన్ యూనియన్ 17వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్ టెక్నీషియన్ యూనియన్ 17వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ముత్తు, తిరుపతి టౌన్ అధ్యక్షుడు జయప్రకాష్, పుత్తూరు అధ్యక్షుడు నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం వేగంగా మారుతున్న ఎలక్ట్రానిక్ రంగంలో లేటెస్ట్ టెక్నాలజీని ప్రతి టెక్నీషియన్ నేర్చుకోవాలని సూచించారు. కొత్త ఎల్ఈడి టీవీల మరమ్మతులకు అవసరమైన టూల్స్ కోసం ప్రభుత్వ సహకారం అవసరమని కోరారు. అలాగే యూనియన్ సభ్యులందరూ కుటుంబ సంక్షేమ పథకంలో చేరి ప్రయోజనాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

కేశ ఖండన మహోత్సవంలో మాజీ మంత్రి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణం ఏఎంసీ కళ్యాణ మండపం నందు నియోజకవర్గ వాలంటరీ విభాగ అధ్యక్షులు, యువ నాయకులు సీఎం దిలీప్ సోఫియా దంపతుల కుమార్తె సిడి వినీషా కేశఖండన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్.కే. రోజా ముఖ్య అతిథిగా పాల్గొని, చిన్నారి వినీషాకు ఆశీర్వాదాలు అందజేసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేదికపై సంప్రదాయ పద్ధతుల ప్రకారం వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం దేవస్థానం ధర్మకర్తల మండలి అభినందన సభ

హాజరైన శాసనసభ్యులు కలికిరి మురళి మోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గ ఐరాల మండలం వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం నందు ధర్మకర్తల మండలి అధ్యక్షుల సభ్యుల ఆత్మీయ అభినందన సభ అత్యంత రంగ రంగ వైభవంగా దేవస్థానం అతిథి గృహం దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో హాజరైన నాయకులు కార్యకర్తలు అభిమానులు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ బోత్ హరి ప్రసాద్, వర్ణికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా చైర్పన్ హేమలత, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ధర్మకర్తల మండల సభ్యులు ఉట్ల నాగరాజు నాయుడు,పి సుబ్బారెడ్డి, కత్తి సుధాకర్ రెడ్డి, ఐరాల మండలం చంద్రశేఖర్ రెడ్డి, బంగారుపాళ్యం శివప్రసాద్, కుప్పం టిడిపి సభ్యురాలు వసంతమ్మ తదితర ధర్మకర్త సభ్యులందరూ పాల్గొన్నారు. ఐరాల జెపిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి యువరాజు నాయుడు, ఐరాల టిడిపి మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, తవనంపల్లి మండల అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, బంగారుపాలెం మండల అధ్యక్షులు ధరణి ప్రసాద్, టిడిపి సినియరనాయకు లుఎ న్సీ జయప్రకాష్ నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం మండల అధ్యక్షులు లతా బాబు, బంగారుపాలెం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు ,టిడిపి సీనియర్ నాయకులు గిరిబాబు నాయుడు, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, బోర్డు సభ్యులు నియోజకవర్గ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యర్రావారిపాలెం ఎస్ఐగా విశ్వనాథ లోకేష్

విశాలాంధ్ర-యర్రావారిపాలెం: యర్రావారిపాలెం మండలం ఎస్సైగా విశ్వనాథ లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎస్సై బాలకృష్ణయ్యను జిల్లా పోలీస్ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఎస్పి సుబ్బారాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు బాలకృష్ణయ్య రిలీవ్ కాగా వారి స్థానంలో విశ్వనాథ లోకేష్ బాధితులు చేపట్టారు. ఎస్సై కు పలువురు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

అమ్మవారి సేవలో మాజీ డిజిపి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మాజీ రాష్ట్ర డిజిపి, మాజీ ఆర్టీసీ ఎండి. ద్వారక తిరుమలరావు కుటుంబ సమేతం గా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ ఏఈఓ రాధాకృష్ణ మూర్తి, తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, సూపరింటెండెంట్లు మునిచెంగల్రాయులు, సురేష్, ఇన్స్పెక్టర్లు, ఆలయం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న ద్వారక తిరుమలరావు కుటుంబానికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

వైఎస్సార్ సిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లికార్జున

విశాలాంధ్ర-కుప్పం: రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గుడుపల్లి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్.మల్లికార్జునని నియమించినట్లు ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వై.కా.పా సమన్వయకర్త కెఆర్‌జె భరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్త ను గుర్తించి పదవులు ఇవ్వడం జరిగిందని, పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో గంగమ్మ చాటిపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలో బుధవారం ఏడుగంగమ్మల జాతరను పురస్కరించుకుని ఆదివారం చేరివారి మండపం వద్ద గంగమ్మకు సంబంధించి కొండమిట్టలో చాటింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తెట్టురాయి గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలను రజకులు సంజాకుల గురవయ్య, బాలసుబ్రహ్మణ్యం చేశారు. అనంతరం ధూప, దీప నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ కమిటీ సభ్యులు వజ్రం కిషోర్, అంజూరు రాజా, నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్, మెకానిక్ రెడ్డి, సుబ్బు, పవన్ రాయల్, సతీష్రయల్, గ్యాస్ బాబు, చందు, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో మోస్ట్ వాంటెడ్ నిందితుడు అరెస్ట్

రేప్, ఎస్సీ - ఎస్టీ అట్రాసిటీ కేసులో కీలక పరిష్కారం

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలం ఓ ఎస్టీ కాలనీకి చెందిన ఓ మహిళ ఫిర్యాదు మేరకు నమోదైన రేప్ మరియు ఎస్సీ - ఎస్టీ చట్టం కేసులో ప్రధాన నిందితు డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుడిపాల పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా, బాధితురాలికి గాయాల చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు డీఎస్పీ సాయినాథ్, వెస్ట్ సర్కిల్ సీఐ శ్రీధర్ నాయుడు, గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. ఆదివారం మధ్యాహ్నం బుచ్చన్న కండిగ క్రాస్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతను తన పేరు జాన్ అలెక్స్ (35), తండ్రి జాన్, స్వస్థలం కన్యాకుమారి (తమిళనాడు)గా పోలీసులు నిర్ధారించారు. ప్రస్తుతం అతడు కాట్పాడి, వేలూరు ప్రాంతాల్లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. పోలీసుల విచారణలో, నిందితుడిపై తమిళనాడు రాష్ట్రంలో 50కు పైగా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు, కాట్పాడి పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో దొంగతనాలు, దోపిడీలు, హత్యాయత్నాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా వంటి కేసుల్లో జైలుశిక్ష అనుభవించినట్లు సమాచారం. బాధితురాలిని బెదిరింపులు, బలవంతానికి గురిచేసినట్లు, పలుమార్లు లైంగిక దాడులకు పాల్పడినట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇటీవల ఆమె కుటుంబ సభ్యులపై దాడి చేసిన ఘటనకూ ఇతడే కారణమని పోలీసులు భావిస్తున్నారు. అరెస్ట్ సమయంలో నిందితుడి నుంచి ఇనుప రాడ్, పెప్పర్ స్ప్రే, మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అతడిని రిమాండ్‌కు తరలించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేసును వేగంగా ఛేదించిన గుడిపాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామ్మోహన్ మరియు సిబ్బందిని పై అధికారులు అభినందించారు.

గురవరాజుపల్లిలో బాధిత కుటుంబ సభ్యుల నిరసన

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం లోని గురవరాజు పల్లిలో రాత్రి ఎవరు ఇంటిలో లేని సమయంలో స్థానిక టిడిపి నాయకులు ఖాదర్ భాష, తిరుపతి మునికృష్ణ మాటలు విని రెవెన్యూ అధికారులు మా ఇంటిని నేలమట్టం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న సామాన్లు సైతం ధ్వంసం అయ్యాయని, మేము ఇప్పుడు నడి రోడ్డులో ఉండాల్సిన పరిస్థితి నెలకొని ఉందని దీనికి సరైన సమాధానం వచ్చేంత వరకు ఇల్లు కూల్చేసిన ప్రదేశాన్ని వదిలి వెళ్ళమని గురవరాజు పల్లి లోని ఇల్లు కూల్చేసిన ప్రదేశంలో మైమూన్ కుటుంబ సభ్యులు బైఠాయించారు. తమకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమది ప్రభుత్వ భూమి అయితే పక్కనే ఖాదర్ బాషా కట్టుకొని కాపురం ఉంటున్న ఇల్లు కూడా ప్రభుత్వ భూమి అని అన్నారు. పక్కనే ఉన్న ఇల్లులు వదిలేసి మా ఇల్లును మాత్రమే కూల్చివేయడంలోని ఆంతర్యం ఏమిటో? టిడిపి నాయకులు రెవెన్యూ అధికారులను పావులుగా వాడుకున్నారని ఆరోపించారు.

పంటల బీమాపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-గుడిపాల: పంటల నష్టాల నుంచి రైతులను ఆర్థికంగా రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వ పిఎం పంటల బీమా యోజనను ప్రతి రైతు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని గుడిపాల మండల వ్యవసాయ అధికారి యం. సంగీత పేర్కొన్నారు.వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, వరదలు, కరువు తదితర ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, రైతులు ముందస్తుగానే పంటల బీమా చేయించుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా వరి పంట సాగు చేసే రైతులు డిసెంబర్ 31లోపు ప్రీమియం చెల్లించి బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. మిగతా పంటల రైతులకు జనవరి 3 వరకు అవకాశం ఉందన్నారు. రైతులు తమ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, భూమి పట్టా పాస్‌బుక్ తీసుకువెళ్లి సమీపంలోని డిజిటల్ అసిస్టెంట్ కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లలో పంటల బీమా నమోదు చేయించుకోవచ్చని వివరించారు. బీమా ద్వారా పంట నష్టపరిహారం పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని తమ పంటలకు భద్రత కల్పించుకోవాలని ఏ.వో యం.సంగీత విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్డుకు భూమి పూజ

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల కేంద్రమైన కార్వేటి నగరం పెద్ద దళితవాడలో ఆదివారం సిమెంటు రోడ్డుకు స్థానిక సర్పంచ్ ఎం.ధనుంజయ వర్మ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 15 ఆర్థిక నిధులు మూడు లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలియజేశారు. సీసీ రోడ్డుకు భూమి పూజ చేయడంతో అక్కడ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతి శేషాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ మరియు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ తానంకి నానాజీలకు ఆదివారం తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం ఛైర్మన్ చిల్లకూరు దశరధరామిరెడ్డి, ఈవో కొమ్మలపూడి నవీన్ కుమార్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. టీడీపీ సీనియర్ నాయకులు చిల్లకూరు పట్టాభిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, మోమిడి వెంకట క్రిష్ణయ్య, బూదనం సాగునీటి సంఘం ఛైర్మన్ సూరానేని రామచంద్రరావు, బల్లవోలు దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి, కలవకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఛైర్మన్ కందల అర్చన, తమ్మినపట్నం కోదండరామస్వామి ఆలయ ఛైర్మన్ కోట సతీష్ యాదవ్, యేరూరు పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి తదితరులు యంయల్ఏ వెంట ఉన్నారు.

వడమాలపేట నూతన ఎస్ఐగా హరీష్

విశాలాంధ్ర-వడమాలపేట: తిరుపతి జిల్లా వడమాలపేట మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బి.హరీష్ శనివారం సాయంత్రం 5 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు మునుపు ఉన్న ఎస్ఐ ధర్మారెడ్డి రేణిగుంటకు బదిలీ అయ్యారు... ప్రస్తుతం మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన హరీష్, పాకాల పి.ఎస్సై నుంచి నేడు వడమాల పేట మండల ఎస్ఐ గా వచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జూదం, గంజాయి, మద్యం, వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

ముత్యాలమ్మ సన్నిధిలో పాశింతో నాయకులు

విశాలాంధ్ర-చిల్లకూరు: తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో జరిగిన పూజాకార్యక్రమాలలో యంయల్ఏ పాశిం సునీల్ కుమార్, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ మరియు మండల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వర్షాలవల్ల ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వర్షాల వల్ల ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో అదివాండీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా తుఫాన్ కారణంగా భవననిర్మాణ కార్మికులు ఉపాది కోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. అంతే కాకుండా వారికి గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్సు చట్టాలపై అవగాహన కల్పిం చారు. గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమబోర్డులోని నిధులను ఇతరఅవసరాలకు మళ్లించి వాడుకున్నారని తీవ్రంగా విమర్శించారు. దారి మళ్లినిధులను వెంటనే సంక్షేమ బోర్డుకు జమ చేయాలని కోరారు. పెండింగ్ క్లెయిమ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి తెండు మల్లికార్జున్, సీపీఐ ఏరియా కార్యదర్శిజనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రొడ్డ గోపి, రమేష్, దివాకర్, సురేష్, రవికుమార్, గురవయ్య, రవదయ్య, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు భరోసా

గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా చేయూత అందిస్తున్నామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన నగదు చెక్కులను ఆయన చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేతుల మీదుగా సీఎం సహాయనిధి కింద మంజూరైన 23 లక్షలా 74 వేలా 944 రూపాయల నగదు చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న వారికి నాలుగు కోట్ల వరకు సీఎం సహాయనిధి కింద అందించడం జరిగిందని తెలిపారు. గత వైకాపా హయాంలో రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తు పెట్టుకోవాలని, లబ్దిదారులందరూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్,భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు రాజు, శివ కుమార్,రహీమ్,బిల్లు చెంచు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ భక్తుడు శివ ప్రసాద్ ఆదివారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10, 01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ అధికారులకు విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ సదాశివరావు కూడా ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని 16వ నెంబర్ జాతీయ రహదారి రాచపాలెం గ్రామం రోడ్డు సమీపంలో ఉన్న డాబా వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు ద్విచక్ర వాహనదారులు తెలియజేస్తున్నారు. ఆదివారం డాబా దగ్గర మేనకూరుకు చెందిన వెంకటేశ్వర్లు గూడూరులో చదువుతున్న తమ పిల్లల కోసం రోడ్డు మార్గాన పోతుండడంతో డాబా సమీపంలో బైకు అదుపుతప్పి పడిపోవడంతో భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వైద్య నిమిత్తం హైవే అంబులెన్స్ ద్వారా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఐజెఎం సిబ్బంది తరలించారు. ఈ ప్రమాదాల కారణం డాబా వారు టాబా చుట్టూ లారీలు ఆపుకునేందుకు మట్టి తోలి ఉన్నారు. వర్షం కారణంగా ఆ మట్టి లారీ టైర్లకు చుట్టుకుని రోడ్డు మీద వదలడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై పేరుకుపోతున్న మట్టిని తొలగించే విధంగా చెర్లు తీసుకోవాలని ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.

నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ 'మీ కోసం' కాల్‌సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా ఫిర్యాదుల స్థితి తెలుసుకోవాలన్నా 1100కి కాల్ చేయవచ్చని తెలిపారు. కొత్త అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ ఈ నెల 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరుపతి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొననున్న ఈ కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలతో రావాలని సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల స్లిప్పులు తీసుకురావాలని, సమస్య పరిష్కారం అయిన తరువాత ఫోన్ ద్వారా మెసేజ్ అందుతుందని చెప్పారు. వాట్సాప్ ద్వారా నోటీసులు, ఎండార్స్మెంట్లు పంపిస్తున్నామని, రిజిస్టర్ పోస్టు ద్వారా కూడా అందిస్తున్నామని వివరించారు. అర్జీలు పూరించే సమయంలో స్పష్టమైన వివరాలు ఇవ్వాలని, పునరావృత అర్జీలకు పాత రసీదులు తప్పనిసరి అని సూచించారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులను తీవ్రంగా కొట్టిన వైస్ ప్రిన్సిపాల్

ఒక విద్యార్థికి తీవ్ర గాయాలు.. పోలీసు విచారణలో వైస్ ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని వెంకట రెడ్డి పాలెం పంచాయతీ వాకాటి వారి కండ్రిగ గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఏకలవ్య గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి వైస్ ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ బాల బాలికలు పై తీవ్రంగా ప్లాస్టిక్ పైప్ తో కొట్టినట్లు విద్యార్థినీ విద్యార్థులు తెలియజేస్తున్నారు. వారిలో ఒక విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. సేకరించిన వివరాలు ప్రకారం 7ఏ తరగతిలో చదువుతున్న శశి కుమార్ అనే విద్యార్థి స్విచ్ బోర్డుపై అసభ్యకరమైన (పురుషుని అవయములు) బొమ్మలు వేశాడని అనుమానంతో శశి కుమారును కొట్టడం జరిగినది. అయితే ఆ ఫోటోలు వేసినది సీనియర్లు అయి ఉండవచ్చునని శశి కుమార్ కాదని అక్కడ విద్యార్థిని విద్యార్థులు తెలియజేస్తున్నారు. తప్పు చేసినది ఒకరైతే అందరిని కొట్టడం ఏమిటని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై శ్రీకాంత్ అరుణ్ కుమార్ ను అదుపులో తీసుకుని విచారిస్తున్నారు.

ఎమ్మెల్యే రామకృష్ణ జోక్యంతో గూడూరు-వెంకటగిరి రోడ్డుకు మోక్షం

విశాలాంధ్ర-వెంకటగిరి: గూడూరు వెంకటగిరి రహదారి పనులు నెలలుగా నిలిచిపోయాయి. ప్రయాణం ప్రజలకు భారంగా మారింది. వినతులు, ఫిర్యాదులు చేసినా పనుల మీద పురోగతి కనిపించలేదు. ఈ పరిస్థితి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి చేరింది. కాంట్రాక్టర్‌ను నేరుగా ప్రశ్నించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌కు ఫోన్ చేశారు. ఇప్పుడు పనులు మొదలుపెట్టండి లేదంటే బ్లాక్‌లిస్టు తప్పదు అని హెచ్చరించారు. ఎమ్మెల్యే హెచ్చరికతో కాంట్రాక్టర్ మళ్లీ పనులు మొదలుపెట్టారు. ఆగిపోయిన రోడ్ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఎన్నాళ్లుగానో ఇబ్బందులు పడుతున్న ప్రజలు పనులు మొదలవడం చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఎమ్మెల్యేకు నేరుగా ఫోన్ చేసి ధన్యవాదాలు తెలుపుతున్నారు. "ఇప్పుడైనా రోడ్డు పూర్తవుతుందన్న నమ్మకం కలిగింది" అని వారు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో దూకుడు పెంచిన ఎమ్మెల్యే నిలిచిపోయిన పనులను కదిలించడంలో ఎమ్మెల్యే జోక్యం కీలకమైంది. రాబోయే రోజుల్లో రహదారి పూర్తయితేప్రయాణ సౌలభ్యంతో పాటు, అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే దూకుడు పెంచారని ప్రజలు భావిస్తున్నారు.

విద్యానగర్‌లో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యానగర్ గ్రామం లో ఆదివారం రక్తదాన శిబిరం జరిగింది. ఎమ్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరాన్ని గూడూరుకు చెందిన మేడి పల్స్ రక్తనిధి కేంద్రం ప్రతినిధి ఎం సురేష్,పలగాటి సాయి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ భారత సైనిక దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మెడిపల్స్ సిబ్బంది దాతలు నుండి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎం.లీలామోహనకృష్ణ కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, పలగాటి సాయిరెడ్డి, రక్తదాతలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో పోలీసుల తనిఖీలు

విశాలాంధ్ర-వెంకటగిరి: అధికారుల ఆదేశాల మేరకు నేడు వెంకటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని టిడ్కో హౌసింగ్ కాలనీ లో సర్కిల్‌కు చెందిన అన్ని ఎస్‌ఐలతో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. అంటీ-సోషియల్ కార్యకలాపాలను నియంత్రించేందుకు ఈ ఆపరేషన్ చేపట్టడం జరిగింది. ఆపరేషన్ సందర్భంగా సరైన పత్రాలు లేని 18 రెండు చక్ర వాహనాలు మరియు 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నాము.

గంగ జాతరపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కార్వేటి నగరం కార్వేటినగరం లో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతర సందర్భంగా స్థానిక రాముల వారి ఆలయం వద్ద సమీక్ష సమావేశాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రాయల్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9న చాటింపు, 16, 17న గంగ జాతర నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గతంలో రాజుల సంస్థానంలో నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు గ్రామస్తులు రజకులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు మంత్రి డోలా అభినందనలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయులు స్వామిని ఆదివారం శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు మర్యాద పూర్వకంగా కలవారు మంత్రిని శ్రీకాళహస్తి కలంకారీ వస్త్రంతో సత్కరించి ముక్కంటి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి చెంచయ్య నాయుడును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

టీటీడీ రాష్ట్ర అధ్యక్షునితో చెంచయ్యనాయుడు బేటీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీ శ్రీనివాస్ యాదవ్ ను శ్రీకాళ హస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయననుముక్కంటి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. తనను ఏఎంసీ చైర్మన్‌గా నియమించినందుకు శ్రీనివాస్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చెంచయ్యనాయుడుకు సూచించారు.

గ్రామీణ కళాకారుల అభివృద్ధి సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర-యర్రావారిపాలెం: యర్రావారిపాలెంలో తిరుపతి జిల్లా గ్రామీణ కళాకారుల అభివృద్ధి సంఘం, మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు ధనాసి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి డి.నాగరాజమ్మలు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల గ్రామీణ కళాకారుల సంఘంను ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే యర్రా వారిపాలెం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. కళాకారుల మండల అధ్యక్షునిగా పులిచెర్ల ఉషారాణి, ఉపాధ్యక్షులుగా పిల్లల రెడ్డమ్మ, ప్రధాన కార్యదర్శి కాలువపల్లి ఉమా మహేష్, కోశాధికారిగా కాల్వపల్లి గణేష్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం మండల తహసిల్దార్ వాసుదేవ్ కుమార్‌ను కలసి గ్రామీణ కళాకారుల అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందని అన్నారు.

నారాయణ పాఠశాలలో క్రీడావైభవం

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం నారాయణ పాఠశాల యందు నారాయణ ప్రీమియర్ లీగ్ పేరుతో క్రీడలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, వేలూరు జిల్లాలోని నారాయణ పాఠశాలల 10వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ టి వి రామకుమార్ (డిఎస్పీ విజిఒ తిరుమల) విచ్చేసి విద్యార్థులకు క్రీడల పట్ల గల అభిరుచిని, క్రీడలు మానసిక వికాశా నికి తోడ్పడుతాయని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల కార్యనిర్వాహ. ణాధికారి కొండల రావు మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి చదువుతో పాటు క్రీడల పట్ల, ఆటలపట్లు ఆశక్తిని పెంచుకోవాలని క్రీడలు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలియజేసారు. వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోర్ డీన్, ఏజీఎం ఎ. శ్రీనివాసులు రవీంద్ర పని కుమార్ ఆర్ఐలు, ప్రిన్సిపాల్స్ రవికాంత్, గుప్త, శ్రీలీలాధర్, అకడమిక్ కోఆర్డినేటర్లు, మరియు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాస్ స్వచ్ఛంధ సంస్థకు బ్రాహ్మకుమారీస్ సేవా పురస్కారం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) స్వచ్ఛంధ సంస్థ గత 40 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా బ్రాహ్మకుమారీస్ వారు సేవా పురస్కారంను ప్రదానం చేశారు. సికింద్రాబాద్ మహాదేవపూర్‌లోని సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో ఆంధ్ర, తెలంగాణ స్వచ్ఛంధ సంస్థల సదస్సులో ఈ సత్కారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ, రాస్ సంస్థ చిన్నారుల నుండి వృద్ధులు, బడుగు,బలహీన వర్గాలు, రైతులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వాటి ప్రభావం గురించి వివరణ ఇచ్చారు. బ్రాహ్మకుమారీస్ సామాజిక సేవా కార్యదర్శి ప్రేమ్ ఆధ్వర్యంలో, ఆంధ్ర - తెలంగాణ బ్రాహ్మకుమారీస్ ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం స్వీకరించినట్టు తెలిపారు. రాస్ ప్రధాన కార్యదర్శి డా. ఎస్.వెంకటరత్నం వివిధ ప్రాజెక్టుల అధికారులు, సిబ్బందిని అభినందించారు.

బోయకొండలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రముఖ క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఉదయాన్నే క్యూలైన్ నందుబార్లు తీరాలి, భక్తుల సౌకర్యార్థంగా ఆలయ ఈవో ఏకాంబరం త్రాగునీరు తీర్థప్రసాదాలు అందేశారు. సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ సిబ్బంది అర్చక సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురికి నీరు విలయతాండవం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తొండంబట్టు గ్రామంలో పారిశుద్ధ్య సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. గ్రామంలోని ముఖ్య రహదారులు, కాలనీలలో మురుగు నీరు పోయేటం దుకు కాలువలు లేకపోవడంతో మురుగునీరు నేరుగా రోడ్లపైకి వస్తోంది.ఇదే పరిస్థితిలో ప్రజలు రోజూ మురుగునీటిని తొక్కుకుంటూ నడవాల్సి వస్తోంది.... ఈ మురుగు నీటివల్ల స్కూల్‌కి పోయే పిల్లలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు వెల్లడించిన వివరాల ప్రకారం, పలుమార్లు అధికారులు, పంచాయతీ కార్యాలయానికి ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదు. చిన్నపిల్లలు, వృద్ధులు ప్రతిరోజూ ప్రమాదంలో నడుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుమురుగునీరు నిల్వ వల్ల దోమల పెరుగుదల, దుర్వాసన, వ్యాధుల వ్యాప్తి ప్రమాదం పెరుగుతుందని ప్రజలు భయపడుతున్నారుగ్రామానికి శాశ్వత మురుగు కాలువలు, డ్రైనేజీ నిర్మాణం అత్యవసరం అని గ్రామస్తులు కోరుతున్నారు ప్రజల ఆరోగ్యం, పర్యావరణ శుభ్రత కోసం వెంటనే చర్యలు తీసుకొని సరైన పారిశుద్ధ్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు కు పొర్లు దండాలు పెట్టిన కనికరించే వారే లేరు ఇకనైనా అధికారులు మేల్కొని మురికి కాలువల మీద తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కల్లూరు: మండలంలోని పట్టణాలు దేవళం పేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివయ్యకు ఆరుద్ర నక్షత్రం చాలా శ్రేష్టకరం. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

పేద విద్యార్థినికి ల్యాప్ ట్యాప్ అందచేత

విశాలాంధ్ర-కోట: కోట పట్టణానికి చెందిన శ్రీషిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో దాతలు దాతృత్వంతో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నందిని అనే విద్యార్థినికి రూ.50 వేలు విలువగల ల్యాప్ టాప్ ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా అల్లం రమణయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నందిని తండ్రి లేని కారణంగా తల్లి కూలి పనులు చేసి తన బిడ్డను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. ఈ క్రమంలో చదువు మధ్యలో ఆగకూడదు అనే ఉద్దేశంతో గుర్తించిన దాతలు దాతృత్వంతో ఉన్నత చదువులు చదివేందుకు ల్యాప్ ట్యాప్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం, కే.భాస్కర్ రెడ్డి, సుబ్బారాయుడు, ఆర్ వెంకటేశ్వర్లు, ఆర్ చంద్రాచారి, నవీన్ బాబు, గిరిధర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామి పాలక మండలి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ గాండ్లపల్లి గ్రామంలో వందల సంవత్సరాల నాటి శ్రీ అభయ ఆంజనేయ స్వామి పాలకమండలి ఏర్పాటు ప్రమాణ స్వీకారం తరతరాలుగా జమ్ములమడుగు కుటుంబీకులు శ్రీ అభయ్ ఆంజనేయస్వామి ఆలయానికి పునాది వేశారు అప్పటినుంచి అంచలంచలుగా ఆలయాన్ని నిర్మించారు. ఆదివారం ముఖ్య అతిథిగా పుంగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం ఏర్పాటు చేయాలని అధిక సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు, అనివార కారణాలవల్ల ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యక్రమానికి హాజరు కాలేదు, వైఎస్ఆర్సిపి మండల నాయకులు మండల అధ్యక్షులు నాగభూషణం రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి సర్పంచుల అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి రూపినమ్మ స్థానిక సర్పంచ్ సరస్వతమ్మ, మాజీ శాసనసభ్యులు బగ్గిడి గోపాల్ మాట్లాడుతూ గాండ్లపల్లి మారుమూల ప్రాంతంలో ఉన్న గ్రామాన్ని దేశవ్యాప్తంగా బగ్గిడి గోపాల్ వల్లే గాండ్లపల్లికి గుర్తింపు వచ్చిందని అన్నారు కొద్ది సంవత్సరాలుగా ఉపాధ్యాయులు హరినాథ్ ఉలప చిరంజీవి ఆలయ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి ఈ స్థాయికి తెచ్చారని కొనియాడారు. ఆలయం ఎదుట పాలకమండలి చైర్మన్ బగ్గిడి గోపాల్ ఉపాధ్యక్షులుగా ఉలప చిరంజీవి కార్యదర్శిగా బగిడి రామలింగం ఉప కార్యదర్శిగా జమ్మలమడుగు సరస్వతి కోశాధికారిగా జమ్మలమడుగు సుబ్రహ్మణ్యం కార్యవర్గ సభ్యులుగా జమ్మలమడుగు హరినాథ్ బకిడి నాగార్జున చిటిమిరెడ్డి రామకృష్ణారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి బీర్పేపల్లి వెంకటరమణ ఆంజప్ప, కుమార్, రాధమ్మ, వెంకటరమణ మునియప్ప అలివేలమ్మ రామకృష్ణ మారెప్ప, పాలక మండలి సభ్యులుగా 19 మంది ప్రమాణస్వీకారం చేశారు.

చంద్రగిరి వైఎస్ఆర్‌సీపీ నేతల్లో అమితోత్సాహం

రాష్ట్రంలోనే అత్యధికంగా ప్రజల నుంచి సంతకాల సేకరణ - తుమ్మలగుంటలో అట్టహాసంగా కృతజ్ఞతాభివందన సభ వందలాది మంది తరలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు - సంతకాలు సేకరించిన ప్రతులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అందజేత ఆత్మీయ విందుతో నేతలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభినందనలు - రాష్ట్రంలోనే అత్యధికంగా ప్రజల నుంచి సంతకాల సేకరణ తుమ్మలగుంటలో అట్టహాసంగా కృతజ్ఞతాభివందన సభ -వందలాది మంది తరలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు సంతకాలు సేకరించిన ప్రతులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అందజేత -ఆత్మీయ విందుతో నేతలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభినందనలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో చేపట్టిన కోటి సంతకాల సేకరణ చంద్రగిరి వైఎస్ఆర్‌సీపీ నేతల్లో అమితోత్సాహాన్ని నింపింది.. రాష్ట్రంలో ఎక్కడా చేయలేని విధంగా 116 పంచాయతీల్లో 1లక్షా, 16వేల మంది సంతకాలు సేకరించడంతో చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంతకాలు సేకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.. అందుకోసం ప్రత్యేకంగా తుమ్మలగుంలోని పార్టీ కార్యాలయం వద్ద కృతజ్ఞతాభివందన సభను నిర్వహించారు.'తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణపై కృతజ్ఞతాభివందన సభ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొన్న చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సొంత గడ్డపై నుంచి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తిరస్కరిస్తూ పెద్ద మొత్తంలో సంతకాలు సేకరించిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఆరంభంలో అరవైవేలు ఎలా చేయాలన్న భయం కలిగిందని, అయితే ఈ రోజు రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా ఒక లక్షా పదహారు వేల సంతకాలు తీసుకురాగలగడం ఆనందంగా ఉందన్నారు. ఈ కష్టమంతా పార్టీ నాయకులు, కార్యకర్తలదేనని, కష్టపడిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుని సమయం వచ్చినపుడు సముచిత స్థానం కల్పించడానికి సిద్ధంగా వున్నానని వెల్లడించారు. కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రతి ఊరిలో ఉవ్వెత్తున ఎగసిపడేలా చేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి వుంటానని స్పష్టం చేశారు. అనంతరం కోటి సంతకాల సేకరణలో భాగస్వాములైన మండల పార్టీ, జిల్లా పార్టీ, రాష్ట్ర పార్టీ, అనుబంధ విభాగాల నాయకులు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియపరిచారు. మండలాల వారీగా సంతకాల ప్రతులు అందజేతచంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి సంతకాలు సేకరించి తీసుకువచ్చిన ప్రతులను ఆయా మండలాల పార్టీ అధ్యక్షుల సమక్షంలో నాయకులు, కార్యకర్తలు అందరూ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతికి అందజేశారు. అనంతరం కోటి సంతకాల సేకరణలో ప్రజల నుంచి వచ్చిన స్పందనను తెలియపరిచారు. ముందుగా పాకాల మండలం, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, చంద్రగిరి, రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాల నుంచి సేకరించిన ప్రతులను ప్రత్యేకంగా తయారు చేయించిన అట్టపెట్టెల్లో భద్ర పరచి అందించారు. జిల్లా పార్టీ కార్యాలయంకు ప్రత్యేక వాహనంలో తరలింపు చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి సేకరించిన కోటి సంతకాల ప్రతులను భద్రపరచిన పెట్టెలను ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి జిల్లా పార్టీ కార్యాలయంకు తలరించారు. ఆ వాహనాన్ని పార్టీ ముఖ్యనాయకుల నడుమ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కోటి సంతకాల ప్రతులను తరలించడానికి ఆయా మండలాల నుంచి తెచ్చిన ప్రతులను పార్టీ నేతలు స్వయంగా బాక్సుల్లో భద్రత పరచి వాహనంలోకి ఎక్కించారు. జగనన్న ఇచ్చిన ఒక్క సందేశంతో పార్టీ నాయకులు ఎంతో నిబద్ధతగా విజయవంతం చేయడాన్ని రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అభినందించారు. కష్టపడిన నేతలు అందరికీ ఆత్మీయ విందు కోటి సంతకాల సేకరణలో నెల రోజులకుపైగా కష్టపడిన పార్టీ నేతలు, కార్యకర్తలు అందరికీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయ విందును అందించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు తరలివచ్చిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు అందరికీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు స్వయంగా భోజనం వడ్డించి ఆత్మీయంగా పలుకరించారు. అనంతరం అందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి హాజరైన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరు నూతన ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పుత్తూరు :తిరుపతి జిల్లా పుత్తూరు అర్బన్ రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైలుగా వి.అశోక్ బి.వెంకటలక్ష్మీలు శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరిం చారు. ఇంతకు మునుపు ఉన్న ఎస్ఐ ఓబయ్య తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయ రికార్డ్స్ ఇంచార్జ్ బదిలీ అయ్యారు. ప్రస్తుతం పుత్తూరు ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ తిరుచానూర్ పి.ఎస్సై మరియు వెంకట లక్ష్మీ ఏర్పేడు నుంచి నేడు పుత్తూరు అర్బన్ రూరల్ ఎస్ఐలుగా వచ్చారు.

ఏఎంసీ చైర్మన్ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడలోని ఆర్ఆర్ఆర్ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఏఎంసీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు హాజరయ్యారు. ఇందులో భాగంగా రైత ల సమస్యలు. మార్కెట్ ఆధునీకరణ, పారదర్శకత సేవల ప్రాముఖ్యతపై ఆయన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీనాయకులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిపై ఏఎస్పీ, ఆర్డిఓ విచారణ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని రెండు గ్రామాల మధ్య నెలకొన్న భూ వివాదం పై తిరుపతి జిల్లా ఏ.ఎస్.పి రవి మనోహరాచారి, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి ఆదివారం విచారణ చేపట్టారు. నీర్పాకోట గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 87 /9 లో 29 సెంట్లు భూమి సంబంధించి రెండు నెలల క్రితం నీర్పా కోట గ్రామం, కాంపాళ్యం గ్రామాల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎ.ఎస్పీ ఆర్డీవో వివాదస్పద భూమిని పరిశీలించారు దీనిపై ఆర్డీవో కిరణ్మయి, వివాదస్పద భూమి ప్రభుత్వ భూమి ఎవరు ఈ భూములోకి ప్రవేశించకూడదు అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసామని తెలిపారు ఈ కార్యక్రమంలో, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, సీఐ తిమ్మయ్య, తహసిల్దార్ శ్రీదేవి, ఎస్సై హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, పలువురు పాల్గొన్నారు.

కోటపల్లిలో గృహ సంపర్గా

విశాలాంధ్ర-కల్లూరు: మండలంలోని పాలెం పంచాయతీ కోటపల్లిలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో గృహ సంపర్గా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ మతం చైతన్యం. గురించి అవగాహన కల్పించారు. హిందువులు సమైక్యత భావం పాటించాలని అప్పుడే నవ సమాజ హిందూ సమాజం రూపుదిద్దుకుంటుందని అన్నారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ పరిరక్షకులు పాల్గొన్నారు.

'చలిపులికి కూల్ కూల్ శాంతిపురం'



విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం చలికి వణికి పోతున్నది. ఎప్పుడు తెల్లవారుతున్నది ఎప్పుడు సాయంత్రం అవుతున్నది తెలియని పరిస్థితుల్లో ఉంది. గత కొన్ని రోజుల నుండి చలికి తోడు తుఫాన్ తోడవడంతో వాతావరణం కూల్ గా మారింది. ఉదయం వేళల్లో బస్సులు,లారీలు వేగంగా వెళ్లలేకపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా మంచు కురుస్తుండడంతో వాహనాలు డిం అండ్ డిప్ లైట్లు వెలిగించుకుంటూ రావాల్సి వస్తున్నది. ప్రమాదాలు కూడా ఉదయం సాయంత్రం సమయాలలో మాత్రమే జరుగుతున్నాయి.దీన్ని గ్రహించి వాహనదారులు నిదానంగా వెళుతూ లైట్లను వెలిగించుకోవాలని పోలీసు వారు సలహాలు ఇవ్వడం జరుగుతున్నది.

గూడూరు ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

. రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జె. ఏ. సి సభ్యులు.

విశాలాంధ్ర-గూడూరు: గూడూరును జిల్లా కేంద్రం చేయాలని,లేనిపక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని జెఏసి కన్వీనర్ దశరధరామి రెడ్డి తదితరులు కోరారు. గూడూరు పట్టణంలోని గడియారం స్తంభం వద్ద జెఏసి అధ్వర్యంలో రిలే దీక్షలు మొదలయ్యాయి. గూడూరును జిల్లా చేయాలంటూ గత కొద్ది రోజులుగా నియోజకవర్గ స్థాయిలో నిరసనలు జరుగుతున్నాయి. అన్నీ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు తమ వంతు మద్దతు ప్రకటించారు.ఈ క్రమంలో భాగంగా పట్టణంలోని గడియారం స్తంభం వద్ద జె.ఎ.సి అధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజైన ఆదివారం నాడు జెఏసి ప్రతినిధులతో పాటు ఉద్యోగులు,స్వచ్ఛంధ సంస్థలు, ప్రజా సంఘాలు,మీడియా ప్రతినిధులు, తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు. గూడూరును జిల్లా కేంద్రం చేయాలంటూ వారు నినదించారు.ఈ సందర్భంగా జెఏసి కన్వీనర్ దశరధరామి రెడ్డి, తదితరులు మాట్లాడుతూ గూడూరును జిల్లా కేంద్రం చేయాలన్నారు.లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.తిరుపతి జిల్లాలో కలిపినందు వల్ల నియోజకవర్గ ప్రజలు అవస్థలు పడుతున్నారని, గత ఎన్నికల ప్రచారంలో గూడూరుకు వచ్చిన ప్రస్తుత సీఎం చంద్రబాబు.. గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు.సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో జెఏసి ప్రతినిధులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, నాగేశ్వర రావు,విజయకుమార్, భాస్కర్ గౌడ్,శ్రావణ్ కుమార్, సునీల్, రవి,శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి: యుటిఎఫ్

విశాలాంధ్ర-తడ: తడ మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తడమండల యుటిఎఫ్ శాఖ అధ్యక్షులు కే రాంబాబు కోరారు. మండలంలో కొన్ని పంచాయితీలలో రెండు మూడు హాబిటేషన్ లలోని ప్రాథమిక పాఠశాలలోని 3,4,%d%5 తరగతుల ను 117 జి ఓ రద్దులో భాగంగా మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా భౌతిక వసతులున్న పాఠశాలలకు విలీనం చేసి ఐదు తరగతులకు ఐదు మంది ఉపాధ్యాయుల చొప్పున కేటాయించే పరిస్థితులల్లో భాగంగా ఇటీవల బదిలీలు, మెగా డీఎస్సీలలో సదరు పాఠశాలలో కొన్నింటిలో ఉపాధ్యాయులు భర్తీ అయ్యాయని ఒకరు ఇద్దరు టీచర్లతోనే విద్యాబోధన జరుగుతున్నదని అందుకు గాను ప్రస్తుతం ప్రభుత్వము ఉపాధ్యాయులు పూర్తిగా భర్తీకాని మోడల్ ప్రైమరీ స్కూళ్లలో అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నెలకు రూ 10000/- గౌరవ వేతనంతో నియమించదలచింది. తడ మండలం లోని ఈ క్రింది పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాని అకడమిక్ ఇన్స్ట్రక్టర్ ను తక్షణమే పాఠశాలల్లో నియమించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గా కోరుచున్నాము.1, ఎంపీపీ భీములవారిపాలెం, 2.ఎంపీ ఎస్ వేనాడు, వాటంబేడు కుప్పం పూడికుప్పం లలో అకడమిక్ ఇన్స్ట్రక్టర్ లను నియమించ వలసిన అవసరం ను మండల విద్యాశాఖ అధికారి వారు జిల్లా విద్యాశాఖ అధికారి వారికి దృష్టికి తీసుకెళ్లి అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ ను సాంక్షన్ చేయించి, నియమించాలని కోరుచున్నట్లు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ్ అభయ ఫౌండేషన్ స్థాపకులకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బంగారుపాళెం: కళ్యాణ్ అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, యువ నాయకులు, వల్లేరు కళ్యాణ్ ఆదివారం జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా, కరిడివారిపల్లి మాజీ సర్పంచ్ జయప్రకాష్, జనసేన యువ నాయకులు అభి తదితరులు కలిసి, వల్లేరు కళ్యాణ్ కు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

మహతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం మహతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కుప్పం పిఈఎస్ హాస్పిటల్ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 125 మంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోగా 20 మందిని ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఇందులో మెడిసిన్ 5 ఆర్తో 8, సర్జరీ 4,ఆప్తల్ 2,యూరాలజీ 1 రోగులుగా నమోదైంది. వీరిని తమ వాహనంలోనే కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రికి పంపించారు. వీరికి అయ్యే ఖర్చులు మొత్తం ఆసుపత్రి వారు మహతి ఫౌండేషన్ వారు పెట్టుకోవడం జరుగుతుందని మహతి ఫౌండేషన్ కార్యనిర్వాహకులు శ్రీనివాసులు తెలియజేశారు.

సిల్వర్ జూబ్లీ వేడుకలకు దగ్గుపాటి పురందేశ్వరికి ఆహ్వానం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన ఎంజీఎం సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరు కావాలని బీజేపీ ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరిని ఆహ్వానించారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్లు డాక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య లక్ష్మి దంపతులు ఆదివారం హైదరాబాదులో కలసి ఆమెకు ఆహ్వానపత్రిక అందజేశారు. 2001లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, నారా రామమూర్తి నాయుడు చేతుల మీదుగా ప్రారంభమైన ఎంజీఎం విద్యాసంస్థలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ...సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపు కుంటున్న విషయం వివరించారు. సిల్వర్ జూబ్లీ వేడుకలు 2026 జనవరి నెలాఖరున జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి ఎంజీఎం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిల్వర్ జూబ్లీ వేడుకలకు తప్పక హాజరవుతానన్నారు.

సీఎంను కలిసిన గురవారెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబును టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సూపర్‌సిక్స్ పథకాలు, సంక్షేమ పథకాల విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులపై పూర్తి వివరాలను నివేదిక రూపంలో సీఎంకు రెడ్డివారి గురవారెడ్డి అం దజేశారు.

బంగారుపాలెంలో ఘనంగా 'గోల్డెన్ జిమ్' ప్రారంభం

విశాలాంధ్ర - బంగారుపాలెం : ప్రస్తుత ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనికి జిమ్ మరియు వ్యాయామం అత్యంత ముఖ్యమని ముఖ్య అతిథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా, బంగారుపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన లి'గోల్డెన్ జిమ్'లిను అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ జిమ్‌లో శరీర నిర్మాణానికి మరియు ఫిట్‌నెస్ సాధించడానికి అవసరమైన అత్యాధునిక, అత్యధిక పరికరాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రముఖులు మాట్లాడుతూ నిత్య జీవితంలో వ్యాయామం ఒక భాగం కావాలని, ముఖ్యంగా యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలలో విజయం మాదే : తులసినాథ్

విశాలాంధ్ర -శాంతిపురం : శాంతిపురంలో బిజెపి ఇన్చార్జ్ తులసి నాథ్ మండల కూటమి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం బిజెపిని బలోపేతం చేయడానికి పంచాయతీ స్థాయి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాలు పంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం దే ఈసారి స్థానిక ఎన్నికల విజయమని, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తులసి నాథ్ తెలియజేశారు. గ్రామీణ ప్రాంతంలో కేడర్ను బలోపేతం చేయడానికి నాయకులు కృషి చేయాలన్నారు.

ఘనంగా రాజ్యాంగ నిర్మాత 69వ వర్ధంతి

విశాలాంధ్ర - రామకుప్పం :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ రామకుప్పం పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో టీడీపీ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, గ్రంథాలయ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సీతాపతి, సింగిల్ విండో చైర్మన్ మహ్మద్ రఫీ, మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప, ఐటీడిపి మండల అధ్యక్షుడు సురేష్, మైనారిటీ వింగ్ అధ్యక్షుడు ఆదిల్ బాషా, చాంద్ బాషా, నిసార్, ఎంఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్, మండల ఎంఎస్పీ, మైనారిటీ అధ్యక్షులు నాసిర్ భాష, రిజ్వాన్, వాజిద్, మున్నీ, మన్సూర్, అఖిల పక్ష నేతలు పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే చేపట్టిన అధికారులు
శిథిలావస్థలో గూళ్ళు : శిథిల గృహాలతో అవస్థలు
విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని గాజుల పెళ్లూరు గ్రామంలో సొసైటీ గిరిజన కాలనీలో 'శిథిలావస్థలో గూళ్ళు శిథిల గృహాలతో అవస్థలు' అన్న శీర్షిక విశాలాంధ్ర జాతీయ దినపత్రికలు శుక్రవారం వెలువడిన కథనానికి తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో వెంకటరత్నమ్మలు స్పందిస్తూ గత రెండు రోజులుగా గాజుల పెళ్లూరు గ్రామంలో సొసైటీ గిరిజన కాలనీలో ఇటీవల కూసిన వర్షాలకు ఉరుస్తున్న గృహాలను పంచాయతీరాజ్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, సంయుక్తంగా గ్రామ పరిధిలోని నష్టాన్ని ప్రాథమికంగా అంచన వేశారు, ఉరుస్తున్న గృహాలు పైకప్పు, గోడలు, పాక్షికంగా కూలిన ఇండ్లు, నష్టాన్ని సాంకేతికంగా గుర్తిస్తూ మండల స్థాయి అధికారులు నివేదికలను సమీక్షించి ప్రభుత్వానికి సమర్పించే దిశగా మండలంలోని నష్టాన్ని సమన్వయం చేసి ప్రభుత్వానికి నివేదికల సమర్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల పైన కీలక నిర్ణయం తీసుకుంది. అర్హత కలిగిన వారికి ఇళ్ల మంజూరుకు వీలుగా అధికారులకు కీలక సూచనలు చేసింది. అదనపు సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద ఆసక్తి, అర్హత కలిగిన వారికి ఇళ్లను మంజూరు చేస్తోంది. అర్హతలు.. విధి విధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. దీంతో, పేదలకు ఇళ్లు మంజూరు చేయడానికి అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. దీంతో పేదలకు సొంతింటి కల ఫలించేలా ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గృహాలు లేని వారిని గుర్తించి వారికి గృహాలు మంజూరయ్యే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలి. సింగల్ విండో చైర్మన్ వేంపల్లి భాస్కర్ యాదవ్ అందుబాటులో ఉండి సర్వే అధికారులుచే సర్వే చేపట్టారు. గాజుల పెళ్లూరు పంచాయితీ కార్యదర్శి పేర్నీటి మీనా తేజస్వి, హౌసింగ్ ఏఈ హేమ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వన్నెకుల క్షత్రియుల ప్రాధాన్యతపై సమావేశం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పట్టణంలోని పొన్నాలమ్మ ఆలయం వద్ద ఆదివారం వన్నెకుల క్షత్రయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో వన్నెరెడ్డి కులానికి ఎలాంటి రాజకీయ ప్రధాన్యత ఇచ్చారో అని చర్చించారు. సీఎం పార్టీ అధినేతగా ఇచ్చిన హామీలు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో శ్రీకాళహస్తి మండలం బండారుపల్లి, వెంకటాపురం వద్ద వన్నెకుల క్షత్రియులతో సమావేశమై రాజకీయంగా సముచిత ప్రధాన్యత ఇస్తామని.. ఎమ్మెల్సీ నామినేటెడ్ చైర్మన్. ట్రస్టుబోర్డు చైర్మన్గా, పాలకవర్గంలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అదే విదంగా నాడు బొజ్జల సుధీర్ రెడ్డి పార్టీ ఇన్చార్జి హోదాలో వన్నెకుల క్షత్రియలతో స్వగ్రామంలో సమావేశమై రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా చేయూతనిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ హామీలను అమలు చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఒకటిన్నర సంవత్సరకాలంగా తమకు ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లభిం చలేదని వారు అవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిటీ భవనానికి రెండు ఎకరాల స్థలం, అందుకు అవసరమయ్యే నిధులు ప్రభుత్వం ద్వారా ఇప్పిం చాలని కోరారు. నాడు వారు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తారని వన్నెరుల క్షత్రియ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిది రెడ్డివారి గురవారెడ్డి రాష్ట్రవన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి, నాయకులు పేట బాలజార రెడ్డి, డిల్లీరాజురెడ్డి ఈశ్వరరెడ్డి, మురళి, ప్రతాన్రెడ్డి, గంగిరెడ్డి, నాగరాజు, మస్తానరెడ్డి, శివారెడ్డి, మునెయ్య, ముని సుబ్బారెడ్డి, ఆనంద రెడ్డి, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

టెలికం శాఖ కొత్త ఆదేశాలు జారీ : 6 గంటల తర్వాత వెబ్ వాట్సాప్ దానంతటదే ఓపన్

విశాలాంధ్ర -దక్కిలి: వాట్సాప్, టెలిగ్రామ్ తదితర మెసేజింగ్ యాప్‌లను స్కామ్‌స్టర్లు దుర్వినియోగం చేయకుండా అరికట్టేందుకు టెలికం శాఖ కొత్త ఆదేశాలను జారీ చేసింది. ఇకపై వాట్సాప్‌కు సిమ్ బైండింగ్ నిబంధనలు 6 గంటల తర్వాత వెబ్ వాట్సాప్ దానంతటదే లాగౌట్ అవుతుంది. మళ్లీ క్యూఆర్ స్కాన్ చేస్తేనే లాగిన్ సైబర్ నేరాల్ని అరికట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. వాట్సాప్‌లో టెలిగ్రామ్ తదితర మెసేజింగ్ యాప్‌లను స్కామ్‌స్టర్లు దుర్వినియోగం చేయకుండా అరికట్టేం దుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఇక ప్రధానమైనది. సిమ్ కార్డు బైండింగ్ నిబంధన. ఈ ఫోన్లో సిమ్ ఆ ఫోన్లో వాట్సాప్ ఉంచుకుంటానంటే కుదరదు. ఏ ఫోన్లో అయితే సిమ్ ఉంటుందో అదే ఫోన్లో మాత్రమే సంబం ధిత నంబర్ వాట్సాప్ లేదా టెలిగ్రామ్ పని చేస్తుంది. సిమ్ తీసేస్తే వెంటనే మెసేసింగ్ యాప్‌లు కూడా పని చేయడం మానేస్తాయి. మోసాలు జరగకుండా కొత్త నిబంధనలు : ఫోన్ లో ఉన్న సమాచారం డెస్క్‌టాప్‌లో, లాప్‌ట్యాప్ లో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వెబ్ బ్రౌజర్‌లో వాట్సాప్‌ను ఓపెన్ చేసి, అలాగే మరచి పోతుంటారు. ఆ డెస్క్‌టాప్ తెరిచిన వాళ్లందరికీ అందు లో సమాచారం తెలిసిపోతుంటుంది. ఈ పరిస్థితిని నివారించేందుకు టెలికం శాఖ కొత్త నిబంధనను తీసు కొచ్చింది. అలా తెరిచి వదిలేసిన వాట్సాప్ ఆరు గంటల్లో దానంతట అదే లాగౌట్ అయ్యేలా చూడాలని ఆదేశించింది. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, ఆరాట్టై, జోష్ తదితర మెసేజింగ్ యాప్‌లకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. విదేశాల నుంచి భారతీయులకు ఫోన్ల ద్వారా కాల్ చేసి ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న వారు ఎక్కువగా వాట్సాప్, టెలిగ్రామ్ లాంటి మెసేజింగ్ యాప్‌లు వాడు తున్నారు. మొదట భారతీయులైన భాగస్వాముల ద్వారా ఇండియా సిమ్‌లు సంపాదిస్తున్నారు. వాటిని భారతదేశంలోనే యాక్టివేట్ చేస్తున్నారు.

తుఫాను సహాయక చర్యల్లో పనితీరు అభినందనీయం
తెదేపా రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివకోటీశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: ఇటీవల సంభవించిన దిత్వా తుఫాను సహాయక చర్యల్లో అధికారులు కనపరచిన పనితీరు అభిలషనీయమని టీడీపీ రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివకోటీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ద్విత్వా తుఫాను సందర్భంగా ప్రభుత్వలోని రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఎన్ డి ఆర్ఎఫ్ బృందాలు, పోలీస్ శాఖల అధికారులు స్పందించి చాలా కష్టపడి ప్రజలకు సహాయ సహకారాలు అందించి ఎలాంటి ప్రాణ, పశు, పంట, ఆస్తి నష్టం సంభవించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తమై పహారాకాస్తూ సేవలు అందించి చెరువులు ఫ్లడ్ బ్యాంకులను పరిరక్షించిన జిల్లా అధికారులకు ఆయన ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకించి జిల్లాలోని తీర లోతట్టు ప్రాంతాలైన గూడూరు, సూళ్లూరుపేట, వాకాడు, కోట, చిట్టమూరు, తడ ప్రాంతాలలో గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో రాత్రింబవళ్లు పహారాకాచి ఇసుక బస్తాలు వేసి సహాయ చర్యలు అందించిన జిల్లా అధికార బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే అత్యవసరమైన కోట, వాకాడు మండలాలలో ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో దిత్వా తుఫాను గండాన్ని ఎదుర్కొని రాష్ట్ర ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడటం తమ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వానికి దక్కిందని ఈశ్వరవాక పేర్కొన్నారు.

నెత్తికి హెల్మెట్ - సిటికి సేఫ్టీ బెల్ట్ :ఎస్సై హరిప్రసాద్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: నెత్తి కి హెల్మెట్ సీట్ కి సేఫ్టీ బెల్ట్ ఏర్పాటు చేసుకొని ప్రయాణం కొనసాగించాలని ఎస్సై హరి ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఎస్సై హరిప్రసాద్ వేగం వద్దు ప్రాణం ముద్దు అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు ప్రయాణంలో జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన ప్రజలతో పాటు ద్విచక్ర వాహనదారులు ఆటో కార్మికులతో మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ వాహనాలు నడిపేటప్పుడు ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని నడపాలని సూచించారు. మన జిల్లాలో ఎక్కువ శాతం గుడులు గోపురాలు ఎక్కువగా ఉన్నాయి. తీర్థయాత్రలు చేసేవారు మన మండల రహదారి ద్వారా తమిళనాడు రాష్ట్రం నుంచి, శ్రీకాళహస్తి, తిరుమల, తిరుపతి, కాణిపాకం, లాంటి పుణ్యక్షేత్రాలకు అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్నారు. వర్షాలకు రోడ్లు ధ్వంసమైన సంగతి వారికి తెలియదు. కనుక వారి రాత్రి వేళలో అతివేగంగా ప్రయాణించడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రోడ్డుపై వాహనాన్ని నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించడంతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు వారికి భయం పెట్టాలన్నారు, ఎక్కువగా తాపీ మేస్త్రి త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్నారు.' వేగం పెరిగితే తప్పిన అదుపు వచ్చెను ముప్పు.. ప్రాణాలకు విలువనిస్తూ రహదారి భద్రతా నియమాలు పాటించు మితిమించిన వేగం వద్దు నవ్వుతూ బ్రతుకు నీతో నలుగురని బ్రతికించు' పోలీసులు హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు.

బేతేల్ షారోన్ చర్చిలో సెమి క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం మేజర్పంచాయతీ బాల గుంట వద్ద వెలసిన బేతేలు షారన్ చర్చిలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగింది. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం పురవీధుల్లో ఏసుక్రీస్తు వేషధారణలో కొవ్వొత్తులతో పాస్టర్లు విశ్వాసకులు ర్యాలీ నిర్వహించారు. చర్చికి వచ్చిన విశ్వాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నైకి చెందిన గుణ బాలరాజ్, పాస్టర్లు ఆశీర్వాదం బాబు స్వామి వేలు విశ్వాసకులు పాల్గొన్నారు.

శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటి నగరం : శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 6:30 గంటల నుండి స్వామివారికి అభిషేక పూజ కార్యక్రమం, కార్వేటి నగరం మండలం, కేశవ కుప్పం గ్రామ వాస్తవ్యులు కొండూరు ప్రేమ కిషోర్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం పూజా కార్యక్రమం జరిగినది. భక్తులకు ఆలయ కమిటీ అన్నదానం నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు మోహన్ రాజు, ఉపాధ్యక్షులు కృష్ణస్వామి రాజు, కార్యదర్శి రాజేందర్రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రాజు, పూజారులు రవిచంద్రన్, సుమన్ తదితరుల ఆధ్వర్యంలో భక్తులకు అభిషేక, నైవేద్య ప్రసాదము లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

హరీష్ యాదవ్ పుట్టినరోజు ..శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర- గంగాధరనెల్లూరు: నియోజకవర్గంలోని యువ నాయకులు హరీష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో వెలసిన అలివేలమ్మ దేవస్థానంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.100 కిలోల కేకును కట్ చేసి, వైభవంగా ఆరు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు మండల నాయకులు జిల్లా నాయకులు భారీగా పాల్గొని హరీష్ యాదవ్‌కి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు, మండల అధ్యక్షుడు స్వామిదాస్ జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కోదండ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్లు జ్యోతి యాదవ్, చిన్న, పెనుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాదన్, టిడిపి నాయకులు ఇందిరమ్మ, నియాజ్ అలీ, వినోద్ నాయుడు, శేఖర్, బుల్లెట్ రాజా, ప్రకాష్, మురళి యాదవ్ పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాశిం, తానంకి నానాజీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చిల్లకూరు: తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పూజ కార్యక్రమంలో ,ఆదివారం స్థానిక శాసనసభ్యులు సునీల్ కుమార్, పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీలు పాల్గొన్నారు. ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ చిల్లకూరు దశరధరామిరెడ్డి, ఇవో కొమ్మలపూడి నవీన్ కుమార్ లు ముత్యాలమ్మ అమ్మవారి చిత్రపటాలను బహూకరించారు. ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి, టీడీపీ ఓడూరు నాయకులు చిట్టేటి కీరవాణి, కమ్మవారిపాళెం నాయుడు ఉన్నారు.

స్మశాన వాటికకు దారి నిర్మాణం

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని యానాది కాలనీ స్మశానానికి నూతనంగా దారి నిర్మాణం చేసినట్లు సర్పంచ్ చంద్రశేఖర్ తెలిపారు. గత కొన్ని సంస్థరాలుగా స్మశానం దారి లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఆదివారం నూతన రోడ్డు నిర్మాణం జరగడంతో కాలానివాసులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆరు పంచాయతీల విలీనంతో నగర పంచాయతీగా "సత్యవేడు"

ప్రభుత్వ ఆమోదంతో త్వరలో ఉత్తర్వులు వెలువడే అవకాశాలు

విశాలాంధ్ర-సత్యవేడు: నగర పంచాయతీగా సత్యవేడు పంచాయతీని శ్రేణికరించుటకు అధికారులు కసరత్తును పూర్తి చేసినట్లు సమాచారం.ఇందులో భాగంగా ప్రస్తుతం సత్యవేడు పంచాయితీకి అతి సమీపంలోని ఆరు పంచాయతీలను విలీనం చేసి నగర పంచాయతీగా సత్యవేడును రూపు దిద్దేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంది. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచార సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్యవేడును మున్సిపాలిటీగా మార్చడంతో పాటు అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో మండల అధికారులు రంగంలోకి దిగారు. అయితే దాదాపు 20,000 జనాభా ఉంటేనే నగర పంచాయతీగా సత్యవేడును మార్చడానికి వీలు పడుతుంది.ఈ క్రమంలో తొలత సత్యవేడు పట్టణ పంచాయతీకి సమీపంలోని నరసరాజు అగ్రహారం, కాలమ నాయుడుపేట,కొత్తమారికుప్పం,వెంకటరాజులకండ్రిగ పంచాయతీలను విలీనం చేయడానికి అధికారులు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కానీ నిర్దేశిత జనాభా శాతం లేకపోవడంతో దీన్ని గుర్తించి చివరకు మదనంబేడు పంచాయతీని కూడా నగర పంచాయతీ విలీనం పరిధిలోకి తీసుకొచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి దిశా నిర్దేశం మేరకు మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు రంగంలోకి దిగి ఆయా పంచాయతీ సెక్రటరీలు,గ్రామ సర్పంచులతో మాట్లాడడం, ఇందుకు సంబంధించిన తీర్మానాలు ఆమోదించడం చక చక జరిగిపోయింది. తీర్మానాలతో పాటు ఆయా పంచాయతీ,వాటి జనాభా,భౌగోళిక స్థితి వంటి వివరాలను కూడా నివేదిక రూపంలో ఉన్నతాధికారుల ద్వారా పది రోజులు క్రితమే ప్రభుత్వానికి పంపారు.ప్రస్తుతం నివేదిక కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యాలయంలో ఉన్నట్టు సమాచారం.ఈ నెలాఖరులోపే నగర పంచాయతీగా సత్యవేడు శ్రేణికరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. పైగా ఇతర మున్సిపాలిటీ ఎన్నికల సమయంలోనే ఇక్కడ కూడా ఎన్నికలు నిర్వహించే అవకాశాలు లేకపోలేదు. సత్యవేడుతో సహా ఆరు పంచాయతీలను విలీనం చేసి నగర పంచాయతీగా సత్యవేడును మార్పు చేసినట్లయితే మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్తో నగరపాలన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్రం నుంచి కూడా అత్యధిక నిధులు వచ్చే అవకాశాలు ఉంది. దీంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు మెరుగుపడే అవకాశాలు ఉంది.దీంతోపాటు నగర పంచాయతీ పరిధిలోకి రానున్న ప్రజలపై కూడా పన్నుల భారం అధికమయ్య సూచనలు ఉన్నాయి. ఏడాదికి రెండుసార్లు ఇంటి పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఉంటుంది.పైగా ఇండ్లకు సరఫరా అవుతున్న తాగునీటిపై కూడా పన్ను రెట్టింపు కానుంది. అయితే నగర పంచాయతీగా సత్యవేడును శ్రేణికరించిన పక్షంలో భూముల విలువ కూడా రెట్టింపు అయ్యే సూచనలు ఉన్నాయి.కానీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచులు గా పోటీ చేయడానికి కొందరు సిద్ధపడుతున్న తరుణంలో నగర పంచాయతీగా సత్యవేడును మార్చడానికి ప్రభుత్వం అడుగులు వేయడం పట్ల జీర్ణించుకోలేకపోతున్నారు. మున్సిపాలిటీగా సత్యవేడును శ్రేణికరిస్తూ ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడితే విలీనం అవుతున్న ఆరు పంచాయతీల్లోనూ ఇక సర్పంచులు శకం ముగిసినట్లేనని పరిశీలకులు భావిస్తున్నారు.ఏది ఏమైనా నగర పంచాయతీగ సత్యవేడును శ్రేణికరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే అవకాశం ఇంక ఎంత దూరంలో లేదనిపిస్తుంది.

అర్చక పురోహితులే లక్ష్యంగా దక్షిణ భారతీయ వివాహ పరిచయ వేదిక

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు శ్రీ గాయత్రి దేవి బ్రాహ్మణ సంక్షేమ సమైక్య ఆధ్వర్యంలో దక్షిణ భారతీయ బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక ఫిబ్రవరి 22వ తారీకు 2026 లో పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ ఉద్దండ గణపతి వేద పాఠశాల, కరకంబాడి రోడ్డు, మంగళం తిరుపతి నందు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదం హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరసింహచార్యులు, గాయత్రి బ్రాహ్మణ సేవా సమితి బాలాజీ రాణి పేట గౌరవ అధ్యక్షులు ఆలూరి రామకృష్ణ, సేవా సంస్కృతిక విభాగం కన్వీనర్ లక్ష్మీ రమేష్ మాట్లాడుతూ ఈ వివాహ పరిచయ వేదికను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటూ పిలుపునిస్తూ అలాగే ఈ యొక్క కార్యక్రమానికి కర్ణాటక తెలంగాణ తమిళనాడు ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్య అతిథీ వేదం హరిప్రసాద్ మాట్లాడుతూ శేఖ భేదం చూడకుండా.. బ్రాహ్మణ జాతిని బ్రాహ్మణ పిల్లలను మాత్రమే వివాహం చేసుకొనే విధంగా తల్లిదండ్రులు స్పందించే హిందుత్వాన్ని కాపాడుతూ పిల్లలను బ్రాహ్మణ కుటుంబ సభ్యులకు పిల్లలునే వాడే విధంగా చూడాలని తెలిపారు. అలాగే వివాహ పరిచయ వేదిక కన్వీనర్ బాలాజీ రావు, జిల్లా అధికార ప్రతినిధి బాలాజీ శర్మ రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చిట్టమూరు రమేష్ బాబు, శివరామకృష్ణ, ముకుందాపురం మహేష్, పాతికొండ మురళి శర్మ, నాగార్జున, శివాలయం అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

బిసిఎన్ విద్యాసంస్థలో విజయవంతంగా ముగిసిన స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కళాశాల కుప్పం లో కుప్పం ,గుడుపల్లె,శాంతిపురం, రామకుప్పం, మండలాలతో పాటు వికోట, పలమనేరులోని ఇంటర్మీడియట్ కళాశాలలో సెకండ్ ఇయర్, పాలిటెక్నిక్ కళాశాలలోచివరి సంవత్సరం చదువుచున్న విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ (ఇగనైటో 2025) ను డిసెంబర్ 4వ తేదినుండి 6 వ తేదీ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసిఎన్ విద్యాసంస్థల అధినేత డా.బి.సి నాగరాజ్ గారుముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందింపజేసి ఆరోగ్యాన్నిస్తాయనిఅన్నారు. గెలుపోటములు రెండు సమానంగా స్వీకరించాలని విద్యార్థులకుసూచించారు. యువత క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని, ఈసందర్భంగా గుర్తు చేశారు. క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమనితెలిపారు. త్రోబాల్‌లో ఏపీ మోడల్ స్కూల్,గుడుపల్లెకి చెందిన విద్యార్థులు, ఏపీ మోడల్స్కూల్ నడుమూరు పై విజయమం సాధించారు. ఖోకోలో ఏపీ మోడల్ స్కూల్ నడుమూరుకు చెందిన విద్యార్థులు శ్రీవివేకానంద జూనియర్ కాలేజీ, పలమనేరు పై విజయం సాధించారు. వాలీబాల్‌లో డా.వై.సి.జేమ్స్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ విద్యార్థులు, కుప్పం ఒకేషనల్ జూనియర్ కాలేజీ పైవిజయమా సాధించారు. ప్రతి ఈవెంట్‌లోను విన్నెర్స్‌కు ప్రైజ్ మనీగా రూ.15 వేలు మరియు రన్నర్స్‌కు ప్రైజ్ మనీగా రూ.7వేలు బహుకరించారు. క్రికెట్‌లో డా.వైసి.జేమ్స్ గవర్నమెంట్ పాలిటెక్నిక్విద్యార్థులు, ఎం.ఎఫ్.సి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ పై విజయమా సాధించారు. క్రికెట్‌లో విన్నెర్స్‌కు ప్రైజ్ మనీగా రూ.25 వేలు, రన్నర్స్‌కు ప్రైజ్ మనీ పదివేలు బహుకరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేష్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కాణిపాకం స్వామివారి సన్నిధిలో పోటెత్తిన అయ్యప్ప స్వామి భక్తులు

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం నందు ఆదివారం సెలవు దినం కావడంతో పోటెత్తిన భక్తుల రద్దీ, అయ్యప్ప స్వామి భక్తులతో కిక్కరించిన కాణిపాకం ఆలయం మాడ విధులు, భక్తులకు తగిన సౌకర్యాలను ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు.

వరసిద్ధి వినాయక స్వామి అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకకం శ్రీ వరసిద్ధి స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్‌కి విరాళంగా 1,00,335 రూపాయలు, (చెక్కు) దాత - రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, యాదాద్రి భువనగిరి, తెలంగాణ, వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న

మోడీ సర్కారును సాగనంపుదాం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-పుత్తూరు: ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) పుత్తూరు డివిజన్ ఆఫీస్ బేరర్స్ సమావేశం ఏఐటియుసి కార్యాలయం నందు జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలు రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ దుర్మార్గ చర్య అని పెట్టుబడిదారులకు ఊడిగం చేయడం కోసం వారిని సంతోష పరచడం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ ఈ సాహసానికి పాల్పడింది అని ఆయన అన్నారు.బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుపరిచి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేసే ప్రయత్నం చేస్తుందని కార్మిక హక్కులు కాలరాస్తూ ఉద్యోగ భద్రతను తొలగిస్తూ 8 గంటల పని విధానాన్ని 10 నుండి 15 గంటల వరకు పని చేయించుకోవచ్చు అని ఏదైతే పెట్టుబడిదారులు కోరుతున్నారు ఆశిస్తున్నారు అది అమలుపరచడం కోసం కార్మికుల హక్కులు హరిస్తూ తీసుకువచ్చిన ఈ కార్మిక కోడ్ రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధపడాలని అందుకు అన్ని కేంద్ర కార్మిక సంఘాలు సన్నద్ధం కావాలని ఆయన అన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండగా గూడూరు తిరిగి రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేశారని పోరాటాలకు విసిగిపోయారని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడు దాం అని పిలుపునిచ్చారని అధికారం వచ్చాక ప్రజా పోరాటాలను కార్మిక పోరాటాలను అణచటానికి పోలీసులను ఉపయోగిస్తున్నారని రాష్ట్ర అసెంబ్లీలో క్యాబినెట్లో 8 గంటల పనిని రద్దుచేసి 10:00 పైగా పని చేయాలని అలాగే మహిళలు కూడా రాత్రిపూట షిఫ్టుల్లో పనిచేయాలి అని తీర్మానం చేయడం చూస్తుంటే విశాఖ ఉక్కు ప్రైవేటేకరణపై తప్పుడు ప్రచారం ఆరోపణలు చేస్తుంటే ఊగి ఊగి ఉపన్యాసాలు చెప్పి రెచ్చగొట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిద్రపోతున్నారని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టానికి జనసేన పార్టీ నుండి కోటి రూపాయలు విరాళం ప్రకటించి 18 నెలలు కావస్తున్న ఆ విషయం మరిచిపోయారని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టంలో వాడుకున్న నీధులు తిరిగి జమ చేయిస్తానని ఇచ్చిన హామీ ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. అందుకే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని కూడగట్టి మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు దిగాలని అందులో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలి అని ఆయన పిలుపునిచ్చారు అలాగే పుత్తూరు డివిజన్లో కార్మిక పోరాటాలపై సమీక్ష నిర్వహించి రానున్న కాలంలో చేపట్టాల్సిన పోరాట కార్యక్రమాలకు రూపకల్పన జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పుత్తూరు డివిజన్ కార్యదర్శి ఎస్ చంద్రబాబు కార్యక్రమాలను వివరించగా ధనలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో గోపి హేమావతి వెంకటరమణ శరవణ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదాస జయంతి పాలకలశాల శోభాయాత్ర

విశాలాంధ్ర-వి.కోట: కురబ కుల దైవం కనకదాస 538వ జయంతోత్సవ వేడుకలు మండల కేంద్రమైన వి. కోటలో ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ నుండి మండలం నుండే కాక కర్నాటక, తమిళనాడు నుండి సైతం పెద్ద ఎత్తున పాల్గొన్న కురబకులస్తులు సాంప్రదాయ నృత్యం, కేరళ వాయిద్యం, బాణాసంచాలతో పాలకలశాలను ఊరేగింపు గా మోసుకొని బజారు వీధి మీదుగా వచ్చి కనకదాస విగ్రహం వద్దకు చేరుకొని పాలాభిషేకం చేశారు. ఊరేగింపులో రాష్ట్ర మంత్రి సవిత కూడా పాలకలశం మోసుకొచ్చారు. అనంతరం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో భారి సభ ఏర్పాటు చేశారు. మంత్రి సవిత మాట్లాడుతూ దేవతలే పాలకలశాలతో దిగివచ్చారా అనే రీతిలో ఊరేగింపు సాగిందన్నారు. మండలంలో కనకదాస జయంతిని ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో కురబ కులస్థులనుగా మొట్టమొదట గుర్తించిందే నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మండల వ్యవస్థ ప్రారంభంలోనే ఈ ప్రాంతం లోని బైరెడ్డిపల్లిలో మొట్టమొదట ఎంపీపీ కురబ కులస్తుడు అయ్యారని గుర్తుచేస్తూ ఈ ప్రాంతం లో కురబ కలస్తుల ఐక్యత ప్రశంశించారు. ఇటీవల కుప్పం లో సైతం కనకదాస విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ఆవిష్కరించారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల కోసం అవతరించిన దేవుడు కనకదాస అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు అమర్నాథరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ నాటి యువగళం కొనసాగించిన విధానాన్ని సమర్ధించారు. ఆ ప్రభుత్వంలో నాపైన 24 కేసులున్నాయని తెలిపిన మంత్రి నన్ను ఎమ్మెల్యే గా ఖచ్చితంగా గెలుస్తావు అని ధైర్యం చెప్పి ప్రోత్సహించిన వ్యక్తి అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం లోని కురబ కులస్థుల అభివృద్ధి కి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటక మాజీ మంత్రి వర్తూరు ప్రకాష్ మాట్లాడుతూ ఎదుటి కులాన్ని గౌరవిస్తూ మన కులాన్ని ఆదరిస్తూ అభివృద్ధి కోసం అందరూ ఐకమత్యం తో కలసి కట్టుగా ఉండాలన్నారు. కేవలం కర్నాటక ప్రాంతంలోనే ఘనంగా చేసుకునే దేవర ఇక్కడ ఇంత గొప్పగా చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కోలారు జిల్లా కురబకుల అద్యక్షులు మునెప్ప, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ రంగనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు, సింగిల్ విండో అద్యక్షులు నారాయణ స్వామి, హరినాథ్ రెడ్డి, మండల కురబకుల అద్యక్షులు ఎం.సి.కృష్ణప్ప, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆర్.ధీరజ్, పి.నాగభూషణం, బాలు, బలరాం, ఉమాపతి, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లా ఎస్టియు నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. చిత్తూరులోని విజయం విద్యాసంస్థలు నందు జరిగిన ఎస్టియు 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులుగా రెండవసారి. మదన్ మోహన్ రెడ్డి, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా ఇలియాస్ భాషా ఆర్థిక కార్యదర్శిగా పురుషోత్తం గౌరవ అధ్యక్షులుగా పీతాంబర రాజు, రాష్ట్ర కౌన్సిలర్లుగా గంటా మోహన్, పురుషోత్తం దేవరాజులు రెడ్డి, చంద్రన్, చంద్రశేఖర్ నాయుడు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా కమలాపతి, బొబ్బిలి రెడ్డి జిల్లా అదనపు కార్యదర్శులుగా కిషోర్ కుమార్ రెడ్డి, సుల్తాన్, జిల్లా ఉపాధ్యక్షులుగా రాజేష్ కుమార్ గణపతి, కోదండయ్య, కుమార్, సుబ్రహ్మణ్యం, రాజేష్ కుమార్ స్వామి రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ గా రాధా కుమారి లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా హరి ప్రసాద్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా బాల గంగిరెడ్డి వ్యవహరించారు. అనంతరం ఎన్నికైన సభ్యులందరూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎస్ టి యు నాయకులు అభినందనలు తెలియజేశారు.

ధర్మకర్తల మండలి సభ్యులుగా ఉట్ల నాగరాజు నాయుడు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజవర్గం పూతలపట్టు మండలం, కాణిపాకం ట్రస్ట్ బోర్డ్ ధర్మకర్త మండలి సభ్యులుగా ఆదివారం 11 గంటలకు కాణిపాకంలోని ఆలయ అతిథి గృహ సమీపమునందు ప్రమాణ స్వీకారం చేసిన సంద ర్భంగా పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలంలోని పోటకనుమ గ్రామ పంచాయతీలో ఉండు ఉట్ల నాగరాజు నాయుడును పూతలపట్టు మండలం టిడిపి నాయకులు పూతలపట్టు మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, రాష్ట్ర కార్యదర్శి యువరాజు నాయుడు, జిల్లా వాణి విభాగ అధ్యక్షుడు హిమగిరి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు చంద్రబాబు నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు. పూతలపట్టు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా దుశ్శాలువలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

శిల్పారామంలో అలరించిన నృత్యాలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా ఆదివారం సాయంత్రం జరిగిన భరతనాట్యం ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. నృత్య విహార్ అకాడమీ ఆఫ్ డ్యాన్స్, బెంగళూరు ఆధ్వర్యంలో నాట్య గురువు స్వాతి మీనాక్షి శిష్యులు అందించిన నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు ధీమ్ థానా, పుష్పాంజలి, చిన్న చిన్న మురుగ, మూషిక వాహనం, బాగ్యధా లక్ష్మి, ఏక తంతయ, మాడు మీకుం కన్నె, శివతాండవం, గణేష్ గౌతువం, బ్రహ్మ ఒకటే వంటి సంగీత బద్ధ నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. ప్రదర్శనల్లో పాల్గొన్న చిన్నారులు హర్షవర్ధిని, కృష్ణా అనన్య, రక్షిత, ఇషా గౌడ్ తమ అద్భుత నృత్య నైపుణ్యంతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం శిల్పారామం ఇన్‌చార్జ్ ఏవో సూర్య తేజు, ఏఈ రాధాకృష్ణ చిన్నారులకు సర్టిఫికేట్లు అందజేశారు.